మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట





మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

### విధుల్లో అలసత్వం వహించిన

# కానిస్టేబుల్ సస్పెన్షన్ :ఎస్‌పి

**వనపర్తి ప్రతినిధి 14 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా పెబ్బేరు మండల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఎస్.రాజేంద్రప్రసాద్ పిసి నెంబర్ 2456 పై సస్పెన్షన్ వేటు పడింది.విధుల్లో అలసత్వం వహించినందుకు సస్పెండ్ చేస్తున్నట్లు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్,ఐపీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. రాజేంద్రప్రసాద్ పెబ్బేర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తుండగా, ఎస్పీ ఉత్తర్వుల మేరకు వనపర్తి పట్టణం నందు ట్రాఫిక్ విధుల గురించి వెళ్లాలని పెబ్బేరు ఎస్సై రాజేంద్ర ప్రసాద్‌కు తెలిపారు. అతను ట్రాఫిక్ డ్యూటీ కి వెళ్ళాను అని ఎస్సై దగ్గర గొడవ పెట్టుకొని, ఎస్సై వ్యక్తిగత లాప్‌టాప్ పగల కొట్టడం జరిగింది. ఈ విషయమును ఎస్సై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశారు. కొత్తకోట సీఐ ఈ వ్యవహారంపై విచారణ జరిపి,జిల్లాఎస్పీకి నివేదిక పంపనైనది.కొత్తకోట సీఐ నివేదిక పై జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్,కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేయడం జరిగింది.విధుల పట్ల ఎవరైనా అలసత్వం ప్రవర్తిస్తే డిపార్ట్‌మెంట్ పరంగా చర్యలు తీసుకొనబడతాయని హెచ్చరించారు.

# నేడు సీఎం రేవంత్‌రెడ్డి రాక

### జిఎంఆర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యేలు



ఎమ్మెల్యే జిఎంఆర్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యేలు

**చిన్నచింతకుంట,సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం దమగ్నాపూర్ గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారు. దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి తండ్రి జి. కృష్ణారెడ్డి ఈనెల 5న కన్ను మూశారు. ఆదివారం జి.కృష్ణారెడ్డి దశదినకర్మ కార్యక్ర మానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరై ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. సీఎం వెంట రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరవుతున్నారు. ఇప్పటికే పోలీసుల ఉన్నతాధికారులు శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారు.

### ఎమ్మెల్యే జిఎంఆర్‌కు ఎమ్మెల్యేల పరామర్శ...

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాలిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డితో పాటు నాయకులు శనివారం ఎమ్మెల్యే జిఎంఆర్‌ను పరామర్శించారు. స్వర్గీయ జి. కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యేలు ఘనంగా నివాళుర్పించారు.



ఎమ్మెల్యే జిఎంఆర్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యేలు

# పార్కు స్థలాలు కబ్జా ..

### ప్రజల ఉపయోగం కోసమే పార్కు స్థలాలు..!!

### అగ్రిగోల్డ్ వెంచర్ పార్క్ స్థలాల పరిశీలన..!!

### మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ

**వనపర్తి టౌన్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** పట్టణంలో ఉన్న పార్కు స్థలాలను ప్రజల ఉపయోగా కోసమే వినియోగంలోకి తెస్తామని వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనా టి కృష్ణ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని నర్సింగాయపల్లి సమీపంలో గల అగ్రిగోల్డ్ వెంచర్ పార్కు స్థలాలను సమన్వయకర్త లక్కాకుల సతీష్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గతంలో లేఅవుట్ అప్రూవల్‌తో వెసిన అగ్రిగోల్డ్ వెంచర్‌లో మూడు దిక్కుల పార్కు స్థలాలు వదిలారు అని తెలిపారు. నర్సింగాయపల్లి గ్రామం కావడంతో పార్కు స్థలాలు మున్సిపల్ పరిధిలో ఉన్నాయన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఈపార్కు స్థలాలను కొందరు కబ్జా చేయడానిఇకి కట్రలు పన్నారని, అందులో భాగంగానే మున్సిపాలీటి పరిధిలో నాటిన చెట్లను ,పార్కు స్థలం పేరుతో ఏర్పాటుచేసిన బోర్డును తొలగించారని అన్నారు. అక్రమంగా పార్కు స్థలంలో రియల్ ఎస్టేట్ రాళ్ళను పాతారని,వాటిని వెంటనే తొలగించి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సమన్వయకర్త లక్కాకుల సతీష్,కౌన్సిలర్ బాపనిపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.



అగ్రిగోల్డ్ పార్కు స్థలాలను పరిశీలిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ

### గోపాల్దిన్నె శివారులో 773 సర్వేలో

# అక్రమంగా మట్టి తవ్వకాలు..

### పర్యవేక్షణ లేని అధికారులు



773 సర్వే నెంబర్లు మట్టి తవ్వకం కోసం ఏర్పాటు చేసిన హిటాచి మిషన్

**వీపనగండ్ల సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** మండలంలోని గోపాల్దిన్నె శివారులో 773 సర్వే నెంబర్లు అక్రమంగా మట్టి తవ్వకాలు చేసి పెబ్బేరు లాంటి ప్రాంతాలకు తరలిస్తున్న రెవెన్యూ మైనింగ్ అధికారులు మాత్రం వాటిపై పర్యవేక్షణ లేకపోవడం విశేషం గ్రామాలలో రైతుల పొలాల నుండి ఇండ్ల మరమ్మత్తులకు మట్టిని తీసుకుపోతుంటే రెవెన్యూ అధికారులు ట్రాక్టర్లు ఆపి ఫైన్లు వేయడం షరా మాములు అయింది. కానీ ప్రభుత్వ భూములలో మట్టి తవ్వకాలు హిటాచీలతో చేసి టిప్పటర్లతో పెబ్బేరు లాంటి ప్రాంతాలకు తరలిస్తున్న ఆ విషయాన్ని అధికారుల దృష్టికి తెచ్చిన వాటిపై మటకం నిగా లేకుండా వాటిని పట్టించుకోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. గోపాల్దిన్నె,రంగవరం, గోవర్ధనగిరి రోడ్డు మద్యలో సమీపంలో గోపాల్దిన్నె శివారుకు సంబంధించి 723 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమి ఉంది అక్కడే ప్రభుత్వ భూమిలో రైతులు వర్షాకాలం అయిపోయిన తర్వాత ఆహార ధాన్యాలను నిలువ ఉంచుకుంటే అందుకోసం భూమిని చదరం చేసుకొని అక్కడ వడ్లు తదితర వ్యవసాయానికి సంబంధించినటువంటి ఆహార ధాన్యాలను నిల్వ చేసుకోవడానికి ఉపయోగించుకుంటారు. అలాంటి భూమిని బడా కాంట్రాక్టర్లు మట్టి కోసం బాగా వేసి హిటాచి లాంటి పెద్ద మిషన్లతో టిప్పర్లతో మట్టిని తరలిస్తున్నారని ఆ చుట్టుపక్కల వ్యవసాయ రైతులు తెలిపారు. దీన్ని అధికారులు ఆరికట్టాలని కోరుతున్నారు.రెవెన్యూ అధికారులు ,మైనింగ్ అధికారులు కలిసి ఈ పర్యవేక్షణను చేయవలసినటువంటి అవసరం ఎంతైనా ఉన్నదని కోరుతున్నారు.

### పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేయడంలో

# నిర్లక్ష్యం...



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కేటీఆర్

- త్వరలో పార్టీ ప్రజాప్రతినిధులతో ప్రాజెక్టుల సందర్శన...
- దివ్యాంగుల ఇల్లు కూల్చివేయడం అన్యాయం...
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**నాగర్‌కర్నూల్‌ప్రతినిధి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** పాలమూరు పట్టణ పరిధిలో దివ్యాంగుల ఇండ్లను కూల్చివేయడం అన్యాయమని, వారిని ఖాళీగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్లలో సర్దుబాటు చేయాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివంగత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 2007లో పాలమూరు పట్టణ సమీపంలో దివ్యాంగులకు పక్క ఇళ్ల నిర్మాణాలకు పట్టాలు ఇచ్చారని, అదే కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందిన సీఎం రేవంత్‌రెడ్డి దివ్యాంగుల ఇండ్లను కూల్చివేయడం దారుణమని ఆయన మండిపడ్డారు. పాలమూరు బిడ్డ అని చెప్పుకునే రేవంత్‌రెడ్డి పాలమూరు ప్రాజెక్టుపై నిర్లక్ష్యం వహించవద్దని ఆరోపించారు. 95శాతం పాలమూరు ప్రాజెక్టు నిర్మాణం బీఆర్ఎస్ హయంలోనే పూర్తైందని, కేవలం 5 శాతం నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయకపోవడం సరైన నిర్ణయం, సరైన విధానం కాదన్నారు. కొడంగల్ ప్రాంతంలో ఎత్తిపోతల ప్రాజెక్టులను నిర్మించాలనుకున్న సీఎం గతంలో మెగా కంపెనీ వద్దని చెప్పి అదే కంపెఈనిక పనులు అప్పగించడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా మెగా కంపెనీని బ్లాక్ లిస్ట్ జాబితాలోకి చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ప్రాజెక్టు పనులు దాదాపుగా పూర్తయ్యాయని, మిగిలిన పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. ఆ మేరకు బీఆర్ఎస్‌కు చెందిన ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో కలిసి త్వరలో ప్రాజెక్టుల సందర్శన చేపడుతామన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

### మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని పరామర్శించిన కేటీఆర్...



శ్వేత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కేటీఆర్

జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం పరామర్శించారు. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతలక్ష్మారెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకొని లక్ష్మారెడ్డి స్వగ్రామమైన ఆవంచకు కేటీఆర్, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డిలతో పాటు పలువురు నాయకులు పరామర్శించి శ్వేత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంతకు ముందు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు లక్ష్మారెడ్డిని పరామర్శించి శ్వేత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



లక్ష్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తున్న కేటీఆర్

### అంబేద్కర్ ఆశయాల సాధనకు

# ప్రతి ఒక్కరూ పాటుపడాలి

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు**
**ఆయన ఆలోచనలే భవిష్యత్ మార్గాలకు పునాదులు**
**అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి రూరల్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరం పాటించిన సాధించిన నాడే ఆయనకు ఘనమైన నివాళి అందుతుందని ప్రతి ఒక్కరం ఆయనకు ఆశయ సాధనకు పాటుపడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు డప్పు వాయిద్యాల మధ్యన కోలాటం ఆటపాటలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భగంగా ఆయన డాక్టర్ బి.ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని ఆయన ఆలోచనల కార్యాచరణమే మన భవిష్యత్ తరాలకు పునాదులు అయిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాల్లో మహానుభావుల విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం వారి ఆశయాల సాధన కోసం కట్టుబడి ఉన్నామని సూచించడమే అవుతుందని మనం ప్రతి ఒక్కరం మహానుబావుల ఆశయాల సాధన కోసం పాటుపడాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అంబేద్కర్ విగ్రహం వద్ద తాను హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే గ్రామస్తులకు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పెబ్బేరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,గ్రామ నాయకులు భాస్కర్, నాగరాజు,కోటి శ్యాము మండల నాయకులు సురేందర్ గౌడ్ రంజిత్ కుమార్, భాను ప్రకాష్ రెడ్డి,కంచిరావుపల్లి గ్రామ పెద్దలు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

# రైతులకు అండగా ఉంటాం..

**- మహబూబ్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన బెక్కెం అనిత**
**- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యెన్నం, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్**

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** రైతులకు అన్ని విధాలా అండగా ఉంటామని తమది రైతు సంక్షేమ ప్రభుత్వమని మహబూబ్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన బెక్కెం అనితామధు సూదన్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారం పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె మాట్లాడారు. వైస్ చైర్మన్‌గా పెద్ద విజయ్‌కుమార్ ముదిరాజ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ చైర్‌పర్సన్ అనితారెడ్డి, వైస్ చైర్మన్ విజయ్‌కుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సత్తూరు చంద్రకుమార్ గౌడ్, బెక్కరి మధుసూదన్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, లక్ష్మణ్‌యాదవ్, మారెపల్లి సురేంద్‌రెడ్డి, సీజే బెనహర్ పాల్గొన్నారు.



మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనితకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే యెన్నం, నాయకులు

# ఎలాంటి అవాంతరాలు జరగొద్దు..

### సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనకు పకడ్బందీ బందోబస్తు మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి



సమావేశానికి హాజరైన అధికారులు సిబ్బంది

**మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించి పలు సూచనలు అందజేశారు. దేవరకద్ర నియోజకవర్గం దమగ్నాపూర్‌లో ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి తండ్రి దశదినకర్మకు సిఎం హాజరు కానున్న నేపథ్యంలో బందోబస్తు ఏర్పాటును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ పెద్దవడ్డెమాన్ స్కూల్‌లో బందోబస్తుకు వచ్చిన సిబ్బందికి ఎస్పీ సూచనలు జారీ చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ట్రాఫిక్, పార్కింగ్ విధుల్లో ఉన్న పోలీసు -మిగతా4లో..

### కమ్యూనిస్టుల జీవితాలు

# సమాజానికి వెలుగులు



శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** సిపిఎం రాష్ట్ర నాయకులు ఐద్వా రాష్ట్ర కమిటి సభ్యులు ఎస్ఎస్ లక్ష్మీదేవమ్మ శుక్రవారం హైద్రాబాద్‌లో మరణించగా శనివారం రోజు సిపిఎం జిల్లా కార్యాలయానికి ఆమె పార్థీవ దేహాన్ని తీసుకురాగా పార్టీలకతీతంగా ఆమెకు శ్రద్ధాంజలి ఘటించారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనార్టీ కార్పోరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, పిసి బెక్యం జనార్ధన్, మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎన్పీ వెంకటేష్, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లులక్ష్మి, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లులక్ష్మి, ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణ జ్యోతి, రాష్ట్ర నాయకులు ఆశాలత, సిపిఎం ఉమ్మడి జిల్లా కార్యదర్శులు ఎ.రాములు, పర్వతాలు, వెంకట్రామరెడ్డి, పుట్ట ఆంజనేయులు, సిపిఎం సీనియర్ నాయకులు ఆర్ రామ్‌రెడ్డి, రాందాస్, నాగిరెడ్డి, కందికొండ గీత, కాంగ్రెస్ నాయకులు సంజీవ్ ముదిరాజ్, సిపిఐ నాయకులు విల్సన్, -మిగతా4లో..

# తపోవన్ పాఠశాల విద్యార్థికి మధ్యప్రదేశ్‌లోని సైనిక్ స్కూల్లో సీటు



సాయివల్లభ్

**దేవరకద్ర, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన రమ్య, దశరథ్ కుమార్ దంపతుల కుమారుడు సాయి వల్లభ్ మధ్యప్రదేశ్‌లోని గోకుల్‌దాస్ సైనిక పాఠశాలలో 6వ తరగతిలో సీటు పొందడం జరిగింది. అందుకుగాను తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో పాటు తపోవన్ పాఠశాల ప్రిన్సిపల్ వర్కుటి నిరంజన్‌రెడ్డి, సాయి వల్లభ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సి పల్ వర్కుటి నిరంజన్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రయ్య, నర్సింహులు, అమీర్, అనురాధ, ఉమ, అపర్ణ, సబీహా, పావని, కళ్యాణి, స్వప్న, శిరీష, భార్గవి, గౌతమి, కరిష్మా, రీతు, కనీస్, మౌనిక పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్షల విరమణ

**కృష్ణ, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** ముడుమాల్ గ్రామంలో కుల వివక్ష సంఘటనలో చక్రపాణిని అరెస్టు చేయాలని, సస్పెండ్ చేయాలని, గత 25 రోజులుగా ముడుమాల్ దళిత న్యాయ పోరాట కమిటి ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. అందులో భాగంగానే కృష్ణ తహసిల్దార్ కార్యాలయం ముందు దళిత సంఘాల నాయకులు గత 10 రోజులుగా పై డిమాండ్ల సాధనకై రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారు. శనివారం చక్రపాణిని అరెస్టు చేసినట్లు తెలియడంతో రిలే దీక్షలను విరమించారు. చక్రపాణిని సస్పెండ్ చేయడంతో పాటు చట్టపరమైన శిక్ష పడే వరకు పోరాటాలను కొనసాగిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పృథ్వీరాజ్, ఎమ్మార్పీఎస్ నాయకులు నాగేష్, కెఎన్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ, బొప్పల్లి వెంకటేష్, టిఎస్ ఎమ్మార్పీఎస్, హిందూపూర్, ముడుమాల్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



దీక్షా శిబిరం వద్ద మాట్లాడుతున్న పోలీసులు

## ఘనంగా గణేష్ పూజలు

**శివాలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమం.. మాజీ సర్పంచ్ స్వప్న కిషన్‌రావు**

**దేవరకద్ర, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** కౌకుంట్ల మండలంలోని శివాలయం ఆవరణలో ఘనంగా గణేష్ పూజలు నిర్వహించారు. మఠం సురేష్ స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందించారు. స్వామివారికి పంచా మృతాలతో, పంచ వర్ణాలతో అభిషేకించారు. ఈ విఘ్నేశ్వరుడు ఎల్లవేళలా కరుణించాలని కోరుకున్నారు. వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన, అన్నదాత కౌకుంట్ల మండలానికి చెందిన మాజీ సర్పంచ్ స్వప్న కిషన్‌రావు దంపతులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు అందరూ సంతోషంగా జరుపుకోవాలని, భక్తి శ్రద్ధలతో నిర్వహించాలని, వినాయకుని ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు, మహిళలు, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న కిషన్‌రావు

## మోడల్ పాఠశాల ఉపాధ్యాయుల బదిలీ



బదిలీ అయిన ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

**వెల్దండ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మోడల్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను బదిలీ చేస్తూ శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేయడంతో మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ పుష్పలత, వైస్ ప్రిన్సిపాల్ రాధకృష్ణతో పాటు మరో 16 మంది ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు. గత 12 సంవత్సరాలుగా ఒకే దగ్గర పనిచేస్తూ బదిలీ కావడంతో గుండెభారంతో వేరే స్థానాలకు బదిలీలపై వెళ్లారు. కుటుంబ సభ్యులగా కలిసి ఉన్నామని, ఈ రోజు ఇలా బదిలీపై వెళ్లడం చాలా బాధకరంగా ఉందన్నారు. బదిలీ అయిన ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ పుష్పలత బదిలీ ఉత్తర్వులను అందించారు. వీరి స్థానంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌తో పాటు మరో 16 మంది ఉపాధ్యాయులపై బదిలీపై రానున్నారు. బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు మల్లేష్, భిక్షయ్య, రాఘవేందర్, రమ, రవీందర్, చంద్రారెడ్డి, నర్సింహ్మా, వెంకటేశ్వర్లు, నర్సింహ్ములు, మాధవి, ప్రవీణ్, మంజుల, విష్ణుప్రియ, దిల్షాద్‌బేగం, కే.సుభలు ఉన్నారు.

## గణేష్ విగ్రహ దాతలను సన్మానించిన గ్రామస్తులు

**మూసాపేట, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** మండలంలోని జానంపేట గ్రామంలో ప్రతిష్టాత్మకంగా వినాయక చవితి పండగ 8వ రోజు శనివారం వినాయక మండపం వద్ద విగ్రహదాత, అన్నదాన కార్యక్రమాన్ని గ్రామానికి చెందిన శ్రీ బాలాజీ ఫైనాన్స్ సూ గూరు భానుచందర్‌రెడ్డి మండపంలో గణపతిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించి అనంతరం స్వామి వారి తీర్థ, అన్నదాన ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. గణేష్ మండప నిర్వాహకులు విగ్రహదాతను సన్మానించారు. ఈ సందర్భంగా భానుచందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరుపుకునే వినాయక చవితి పండగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, విద్యా ర్థులు భక్తి కార్యక్రమంతో పాటు విద్యా రంగంలో ఉన్నతమైన చదువులు చదువుకొని తమ ప్రతిభ ను మన ఊరు గర్వించే విధంగా అడుగులు వేయాలన్నారు. ఆ విఘ్నేశ్వరుడు ఎల్లవేళలా అందరిని సుఖ సంతోషాలతో చల్లగా కరుణించవయ్యా గణపయ్య అని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వినాయక మండప నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో గ్రామ యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ వనం శ్రీనివాసులు, నరేష్, యాదగిరి, కృష్ణారెడ్డి, వెంకటేష్, బాలు పాల్గొన్నారు.



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

## మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చిన ఎమ్మెల్యే

**పెబ్బేర్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** పెబ్బేర్ మండలం సూగురు గ్రామానికి చెందిన మండగిరి పెద్దోళ్ల పకిరయ్య మరణించగా, మృతుని ఆర్థిక పరిస్థితి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా మానవతా దృక్పథంతో స్పందించిన ఎమ్మెల్యే దశ దిన ఖర్మఖండల నిమిత్తం 5000 ఇవ్వగ, ఇట్టి చేయూతను మృతుని అల్లుడు వెంకటయ్యకు వారి ఇంటికి వెళ్లి అందజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరసింహ నాయుడు, మండగిరి రాములు, హుస్సేన్, చెన్నామోని అంజి, ఎర్రవటి రాజు, కుమ్మరి ఎల్లస్వామి, ట్రాక్టర్ వెంకటయ్య, కుమ్మరి ఉశన్న తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు సహాయం అందజేస్తున్న కార్యకర్తలు

# ప్రతి బూత్‌లో 200మందికి సభ్యత్వం ఇవ్వాలి

**సభ్యత్వ నమోదులో జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి**

**ఇటిక్యాల సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** జిల్లాలోని 592 పోలింగ్ బూత్లలో ప్రతి బూతులో 200 మందికి బిజెపి పార్టీ సభ్యత్వ నాయకులు ఇవ్వాలని జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం ఉమ్మడి ఇటిక్యాల మండలానికి సంబంధించి కొందండాపూర్ గ్రామం లో బిజెపి పార్టీ మండలాల అధ్యక్షులు జగదీష్ రెడ్డి అబ్దుల్లా అధ్వర్యంలో బీజేపీ సభ్యత్వం నమోదు కార్యకమ్రం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి హాజరు కాగా ఆయన చేతుల మీదుగా పలుదురికి బిజెపి పార్టీ సభ్యత్వ నమోదును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రతి గ్రామనికి వివిధ రకాల నిధుల కింద అభివృద్ధి కోసం నిధులు విడుదల చేస్తుందని గ్రామాలలో జరిగే ప్రతి పనిలో కేంద్రం నిధులు ఉన్నాయని వివరించారు. అలాగే రేషన్ దుకాణాలలో కుటుంబంలో ప్రతి ఒక్కరికి ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నారని. రైతులకు పసల్ బీమా యోజన కిసాన్ సమాన్ నిధి. వంటి పథకాలు పేద ప్రజలకు అందిస్తున్నారని దేశ ప్రజలు భారత ప్రధాని నరేంద్ర మోడీని అదరిస్తూన్నారని ప్రపంచంలోనే అత్యంత ఎక్కువగా ఉన్న పార్టీ సభ్యత్వం కలిగిన బీజేపీ పార్టీ అని జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రతి బూత్ లో 200 ముందికి పార్టీ సభ్యత్వాలు ఇచ్చేలా నాయకులు లక్ష్యం పెటుకోవాలన్నారు. అలాగే అల్లంపూర్ మండలానికి సంబంధించి హరిత టూరిజం భాగంగా జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి చేతులమీదుగా కార్యకర్తలకు బిజెపి పార్టీ సభ్యత్వాన్ని అందజేశారు. సభ్యత్వ ఇంచార్జి కే.కే రెడ్డి నాగేశ్వర్ రెడ్డి అల్లంపూర్ నియోజకవర్గం బిజెపి పార్టీ సీనియర్ నాయకులు రాజగోపాల్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మండలాల పార్టీ అధ్యక్షులు జగదీశ్ రెడ్డి అబ్దుల్లా వెంకటేష్ అధ్యక్షులు వెంకటేష్ ఓబిసి మోర్చా వెంకటేష్ బిజెపి మండలం కార్యదర్శి జనార్దన్ రెడ్డి, మహేష్, నరేష్, నాగముని, గోపాల్, సుధాకార్, షపి తదితరులు పాల్గొన్నారు.



మండల పరిధిలోని కోదండపురంలో కార్యకర్తకు బిజెపి సభ్యత్వం అందజేస్తున్న జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి



టూరిజం హోటల్ లో అల్లంపూర్ బిజెపి పార్టీ కార్యకర్తలకు సభ్యత్వం అందజేస్తున్న జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి

# వనపర్తి జిల్లా కోర్టులో ఎజిపిగా, ఎస్‌సి, సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలి

**ఎపిజి నియమకంలో ఈ సారి కూడా ఆగ్ర వర్గాలకు కేటాయిస్తే దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తాం: దళిత జేఏసీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు జనంపల్లి కిరణ్**



జనంపల్లి కిరణ్

**కొత్తకోట సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** వనపర్తి కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ పీడర్ గా ఈ సారి ఎస్‌సి సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని దళిత జేఏసీ వనపర్తి జిల్లా అధ్యక్షులు జనంపల్లి కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. కొత్తకోటలో కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కోర్టులో సైతం ఆలోచించి తోక్కుతున్నారని మండిపడ్డారు. గత కొన్ని ఏండ్ల నుండి వనపర్తి జిల్లా కోర్టులో ఎజిపి గా అగ్ర వర్గాల వారికే కేటాయిస్తున్నారని, ఈ సారి కూడా అగ్ర వర్గాల వారిని ఎజిపి గా నియమిస్తే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న దళిత ప్రజా సంఘాలతో, వనపర్తి జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళనలు, రాస్తారోకో, ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మేఘారెడ్డి ని ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే, సామాజిక వర్గాన్ని అనగతొక్కే ప్రయత్నం చేస్తున్నాడని అగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి అగ్ర వర్గాల వారికి వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు. వనపర్తి జిల్లా కోర్టులో ఎజిపి గా ఎస్‌సి వర్గాలకు చెందిన వారికి అవకాశం ఉండగా కావాలనే ఎమ్మెల్మే తూడి మేఘారెడ్డి జోక్యం చేసుకొని అడ్డపుల్ల వేస్తున్నట్లు తెలిపారు. ఆ స్థానం లో అగ్ర వర్గాల వారికి చెందిన వ్యక్తికీ ఇప్పించాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ని అన్ని కోర్టులలో ఎజిపి గా ఎస్సీ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని తెలిపారు. కానీ వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఎస్సీ సామాజిక వర్గాలను వ్యతిరేకించడానికి దళిత సంఘాల నేతలు అగ్రహం వ్యక్తం చేశారు. ఈ సారి వనపర్తి కోర్టులో ఎపిజి గా ఎస్‌సి సామాజిక వర్గంకు కేటాయించకుండా, ఆగ్ర వర్గాలకు కేటాయిస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అలాగే వనపర్తి లో రాబోయే స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ , జడ్పీటీసీ ఎన్నికల్లో మా సత్తా చాటుతామని హెచ్చరించారు.

# భక్తి శ్రద్ధలతో శనేశ్వరస్వామికి పూజలు..

**బిజినపల్లి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** నందివడ్డెమాన్ గ్రామంలో వెలసిన శ్రీ సార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం ప్రత్యేకంగా తిల తైలాభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డా. గవ్వమఠం విశ్వనాథశాస్త్రి మాట్లాడుతూ శనివారం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నట్లు తెలిపారు. బ్రహ్మసూత్రం గల పరమశివుని దర్శనం చేయడం పుణ్య ఫలితమని అన్నారు. భక్తుల శనిగ్రహ జన్మరిత్యా గోచారరిత్యా ఉన్న గ్రహదోష పరిహారానికి, శాంతి కొరకు శనేశ్వర స్వామిని నువ్వులనూనె, జిల్లెడుపూలు, జమ్మి, జిల్లెడు ఆకులతో ఈ రోజు స్వామివారిని పూజించారని అన్నారు. అనంతరం బ్రహ్మసూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గణపతి, నందీశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ వి.గోపాలరావు, ఆలయ కమిటి సభ్యులు వీరశేఖర్, ప్రభాకర్, పుల్లయ్య, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతికుమార్, ఉమామహేశ్వర్, జయంత్, సిబ్బంది గోపాల్‌రెడ్డి, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



శనీశ్వరస్వామికి పూజలు చేస్తున్న భక్తులు

# వృత్తి విద్యా శిక్షణకు దరఖాస్తులు: రమేశ్ బాబు

**గద్వాల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పోరేషన్ వారు మైనార్టీస్ (ముస్లిం, సిక్కులు, వబౌద్ధులు, జైనులు, పార్సీకులు) కొరకు వివిధ ఐటీ, ఎడ్యుకేషన్, హెల్త్, అకౌంటింగ్, నిర్మాణ రంగం, వెటర్నరీ మరియు డైరీ, ఫ్యాషన్, డిజైనింగ్, బ్యుటీషియన్, హార్టికల్చర్, టూరిజం మరియు హస్పిటాలిటీ, డ్రైవింగ్, ఎలక్ట్రానిక్స్, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్) రంగాలలో శిక్షణ, ఉద్యోగం కల్పించే వృత్తి శిక్షణ సంస్థలను ట్రైనింగ్ పార్ట్నర్లుగా నియమించుటకు గవర్నమెంట్ మరియు ప్రైవేట్ వృత్తి శిక్షణ సంస్థల ను ట్రైనింగ్ పార్ట్నర్లుగా నియమించుటకు గవర్నమెంట్, ప్రైవేట్ వృత్తి శిక్షణ సంస్థల నుండి దరఖాస్తులను అహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి ఎం.పి రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వృత్తి శిక్షణ సంస్థలు జాతీయ నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఎన్‌ఎస్‌డిసి/ టిఎస్‌కె/ ఈజిఎమ్ఎమ్/ ఎమ్‌ఈపిఎమ్ఎ తో గుర్తింపు అనుసంధానం అయి ఉండవలను, స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ లేదా డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ తో గుర్తింపు పొంది ఉండాలన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన వృత్తి శిక్షణ సంస్థల తమ దరఖాస్తులను విసి, ఎమ్‌డి, టిసిఎమ్ఎమ్‌సి, ఎచ్‌ఈఎడి ఒఎమ్ఎమ్‌ఐసి, హైదరాబాద్ కార్యాలయంలో అక్టోబర్ 4వ తేదీ సాయంత్రం 5:00 లోపు సమర్పించాలని, ఇతర వివరములకు మొబైల్ నెంబర్:7013032567 సంప్రదించాలని తెలిపారు.

# కార్మికులకు సంక్షేమ పథకాలు ప్రభుత్వమే అందించాలి

**ఆత్మకూర్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా అసంఘటిత రంగంలో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలను ప్రభుత్వమే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అచలభారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి రాజు డిమాండ్ చేశారు. శనివారం రోజు ఆత్మకూరు మండలంలోని మొట్లంపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రస్తుతం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలలో కోత విజయంచెందుకు ఇన్సూరెన్స్ పథకాలకు అప్పజెప్పడం సరైన విధానం కాదని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్మికులకు చెల్లించాల్సిన ప్రమాద భీమా కానీ ప్రమాదవశాత్తు మరణించినప్పుడు చెల్లించే భీమా విషయంలో గానీ కేంద్ర ప్రభుత్వం తప్పించుకునేందుకు ప్రయత్నిస్తుందని ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడం వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఆయన అన్నారు. రాష్ట్రంలో కూడా భవన నిర్మాణ కార్మికులకు ఎలాంటి భీమా అమలు కాకపోవడం మూలంగా కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని కార్మిక శాఖ అధికారులు భవన నిర్మాణ కార్మికులకు ప్రత్యేక ప్రమాద భీమా పథకాన్ని వర్తింపజేసి ప్రభుత్వమే అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు అండగా అచల భారత కార్మిక సంఘాల సమాఖ్య నిరంతరం కృషి చేస్తుందని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పే ప్రయత్నాన్ని విరమించుకోకపోతే దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమంలో పునుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు ప్రసాద్, కొండన్న, వెంకట రాములు తదితరులతో పాటుగా పలువురు పాల్గొన్నారు.



మొట్లంపల్లి గ్రామంలో ప్రసంగిస్తున్న రాష్ట్ర కార్యదర్శి సిరాజు

# సిపిఎం పార్టీ రథసారథి కామ్రేడ్ సీతారాం ఏచూరికి నివాళులు

**మాగనూరు, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శ్వాసకోశ సమస్యతో బాధపడుతూ చనిపోయిన సీతారాం ఏచూరికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుంజనూరు ఆంజనేయులు, సీనియర్ నాయకులు భరత్‌కుమార్ మాట్లాడుతూ సీతారామ్ ఏచూరి విద్యార్థి సంఘం అఖిల భారత అధ్యక్షునిగా, సిపిఎం పార్టీ కేంద్ర కమిటి సభ్యునిగా, పార్టీ పోలిట్ బ్యూరో సభ్యునిగా, పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూనే మరణించడం పార్టీ శ్రేణులకు తీవ్ర విషాదకరమైన విషయం అన్నారు. రాజ్యసభ సభ్యునిగా రెండుసార్లు విద్యాహక్కుచట్టం, సమాచార హక్కుచట్టం, అటవి హక్కుల చట్టం, ఉపాధి హామీ చట్టం తీసుకురావడానికి అమలుకు కృషి చేశారని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో వాకిటి వెంకటయ్య, బ్యాగరి నరసింహులు, గొల్ల నరేష్, భాస్కర్, రాఘవేంద్ర, పాటిమీది వెంకటయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె.నరసింహ, నయీమ్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి.బాలు, మంగలి సూర్యప్రకాష్, అశోక్, వెంకటేష్, బాల్‌సిద్దప్ప, వాకిటి హనుమంతు పాల్గొన్నారు.



సీతారాం ఏచూరికి నివాళులర్పిస్తున్న దృశ్యం

## వాసవి మాతకు పూజలు



అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

**దేవరకద్ర, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం రాత్రి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారికి పూజలు నిర్వహిస్తారు. అందులో భాగంగానే అర్చకుడు హరిశంకరశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అలాగే పల్లకిసేవ నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి ఈ పూజా కార్యక్రమాలను సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. అలాగే అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## గార్లపాడులో 16న మెగా వైద్య శిబిరం

**టిపిసిసి లీగల్ సెల్ కన్వీనర్ రాఘవేందర్‌రెడ్డి**

**కోయిల్‌కొండ, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** ఈనెల 16న మండల పరిధిలోని గార్లపాడు గ్రామంలో నారాయణపేట జిల్లా డిసిసి మాజీ అధ్యక్షులు కె.శివకుమార్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా మెగా వైద్యశిబిరం, రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు టిపిసిసి లీగల్ సెల్ కన్వీనర్ తూర్పు రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు వైద్యులు వైద్య చికిత్సలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. వైద్య చికిత్సలతో పాటు ఉచిత మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని గార్లపాడు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యేను పరామర్శించిన చందుగౌడ్

**దేవరకద్ర, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డిని శుక్రవారం యువజన కాంగ్రెస్ నాయకుడు కోయిల్‌సాగర్ చందుగౌడ్ పరామర్శించారు. ఎమ్మెల్యే తండ్రి కృష్ణారెడ్డి ఇటీవల మృతి చెందారు. దీంతో చందుగౌడ్ దమగ్నాపూర్ గ్రామానికి వెళ్లి ఎమ్మెల్యేను పరామర్శించి కృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు.



## టిపిసిసి అధ్యక్షుడిని కలసిన పేట ఎమ్మెల్యే

**నారాయణపేటటౌన్, సెప్టెంబరు14 ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షుడిగా నియమితులైన మహేష్‌కుమార్‌గౌడ్‌ను శనివారం నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికరెడ్డి వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికరెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్‌రెడ్డి ఉన్నారు.

## ఖిల్లా ఎస్సైగా సురేష్ గౌడ్

**ఖిల్లాగణపురం సెప్టెంబర్, 14 ప్రభాతవార్త:** గణపురం మండలం నూతన ఎస్సైగా శనివారం రోజు సురేష్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీహరి మహబూబ్నగర్కు బదిలీ అయినట్లు తెలిపారు. మండలంలో ప్రజలు చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని నూతన ఎస్ఐ తెలిపారు.



## ఘనంగా వినాయకులకు పూజలు



**దేవరకద్ర, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** మండలంలో శనివారం వినాయకులకు ఆయా గ్రామాలలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని వినాయకుల మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక మండపాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. దేవరకద్రలోని వాసవి మాత ఆలయంలో అర్చకుడు హరిశంకరశర్మ ఆధ్వర్యంలో వినాయకుడికి పలు పూజలు నిర్వహించారు. అలాగే తీగలపల్లకట్ట, కురువకేరి, దళితవాడ రైల్వే స్టేషన్ ఏరియా, చెన్నకేశవస్వామి దేవస్థానం, వాల్మీకినగర్ తదితర ప్రాంతాల్లో వినాయకుడికి భక్తులు పూజలు నిర్వహించారు. **కౌకుంట్ల మండలంలో...** కౌకుంట్ల మండలంలో కూడా శనివారం వినాయకులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను కూడా నిర్వహించారు.

## అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న

**బిజెపి రాష్ట్ర నాయకులు నాగూరావు నామాజీ**

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** అన్ని దానాలకన్నా అన్నదానం మిన్నయని బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు నాగూ రావు నామాజీ అన్నారు. శనివారం పత్తి బజార్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకునికి ఆయనతో పాటు బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. డీలర్ అశోక్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ నందు నామాజీ, పట్టణ బిజెపి అధ్యక్షులు మిర్చి వెంకటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామయ్యగౌడ్, సిద్ధి వెంకట్రాములు, సైదప్ప, నక్క సత్యనారాయణ, శ్రీనివాస్, కమలాపూర్ అయ్యప్ప సేవా సమితి సభ్యులు కాకర్ల భీమయ్య, జెంగిటి వెంకటేష్‌తో పాటు భక్తులు, మహిళలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

## ఏకలవ్య గురుకుల మోడల్ పాఠశాలలో ఘనంగా హిందీ దివాస్...

**వెల్దండ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**మండల పరిధిలోని గుండాల గ్రామంలో ఏకలవ్య గురుకుల పాఠశాలలో శనివారం హిందీ దివాస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సుమన్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కువగా మాట్లాడే భాషల్లో హిందీ 2వది అని, గాంధీజి దేశంలో ఐక్యత తీసుకొని రావడానికి హిందీ భాషనే వాడేవరని గుర్తించారు. పాఠశాలలో హిందీ వర్ణమాల ఆకృతిలో కూర్చొని హిందీ భాష పట్ల తమకున్న గౌరవాన్ని చాటారు. కార్యక్రమంలో శంకర్‌లాల్, గజేందర్, భాస్కర్, కుర్మయ్య, వేదపాల్, కీర్తి, శ్రీనాథ్, నాగేష్, సుధీర్ తదితరులు ఉన్నారు.



హిందీ వర్ణమాల ఆకృతిలో కూర్చున్న విద్యార్థులు

## ఎమ్మెల్యే జీఎంఆర్ తండ్రి దశదినకర్మకు సీఎంతో సహా పలువురు ప్రముఖుల హాజరు..!!

**తరలిరావాల్సిందిగా కాంగ్రెస్ నాయకులు పిలుపు**

**భూత్పూర్,సెప్టెంబర్ 14,ప్రభాతవార్త :** దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) తండ్రి జి కృష్ణారెడ్డి ఈ నెల 5న పరమపదించారు.ఆదివారం 15న సీసీకుంట మండలం దమగ్నాపూర్‌లో జరిగే దశదినకర్మకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డితో సహ పలువురు రాష్ట్ర మంత్రులు హాజరౌ తున్నారు.ఈ సందర్భంగా దశదినకర్మకు దమగ్నాపూర్‌కు వీవీఐపీల తాకిడి ఎక్కువకానున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ జానకి పర్యవేక్షణలో పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.దశదినకర్మకు భూత్పూర్ పట్టణ,రూరల్ ప్రాంతాల నుంచి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌతో పాటు మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డిలు వేర్వేరు ప్రకటనల్లో కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## వినాయక నిమజ్జన సమయంలో చాలా జాగ్రత్త వహించాలి : ఎస్సై శ్రీనివాసులు

**మూసాపేట,సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల వినాయక మండపాల నిర్వాహకులు పోలీస్ అధికారులు, గ్రామపెద్దల సూచనల ప్రకారం గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేయాలని ఎస్సై శ్రీనివాసులు వినాయక చవితి ఉత్సవ కమిటీ నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు. వినాయక నిమజ్జన సమయంలో డిజెలు ఏర్పాటు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు. పోలీస్ అధికారుల సూచనల మేరకు నిర్వాహకులు నిమజ్జన ప్రాంతాలలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా లైటింగ్ ఏర్పాటు చేసుకుని జాగ్రత్త వహించాలని పెద్ద వినాయకులను ర్యాలీగా వెళ్లినప్పుడు పైన కరెంటు తీగలను తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకుని నిమజ్జనానికి తరలించాలని అన్నారు. గణేష్ విగ్రహాల వెంబడి చిన్న పిల్లలు వెళ్లకుండా చూసుకోవాలని నిమజ్జనం చేసేటప్పుడు చెరువుల దగ్గర భారీ విగ్రహాలు ఎత్తలేక బ్యాలెన్స్ తప్పి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయి. నిర్వాహకులు ప్రత్యేక దృష్టివహించి విగ్రహాలను నిమజ్జనం చేయాలని సూచించారు.

## జోరుగా బీజేపీ సభ్యత్వ నమోదు ప్రక్రియ

**కల్వకుర్తి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో శనివా రం బీజేపీ బూత్ అధ్యక్షులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభ్యత్వ నమోదు జిల్లా ఇన్‌చార్జిలు రాఘవేందర్‌గౌడ్, బండెల రామచంద్రారెడ్డి, మొగిలి దుర్గప్రసాద్‌లు ముఖ్య అతిథిగా హజరై సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజల్లో అనూహ్య స్పందన వస్తుందని, స్వచ్ఛందంగా యువత పార్టీ సభ్యత్వ నమోదు చేసుకుంటున్నారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సభ్యత్వ నమోదులో కార్యకర్తలు ముందుండి పనిచేయాలన్నారు. సభ్యత్వం తీసుకున్న వారికి సభ్యత్వ నమోదు పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బోడ నరసింహ, నాయకులు నరేడ్ల శేఖర్‌రెడ్డి, పాలకూర్ల రవిగౌడ్, బృంగి వివేకానంద, గంగాధర్, బాబీ తదితరులు ఉన్నారు.


## ఎస్‌జీఎఫ్ మండల క్రీడలలో మెరిసిన వేముల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**మూసాపేట,సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించగా అండర్ 17 వాలీబాల్ బాలుర మొదటి బహుమతి మూసాపేటపై గెలుపొందడం జరిగింది. కబడ్డీలో అండర్ 17 రెండో బహుమతి బాలురు సాధించారు. బాలికలు కబడ్డిలో మొదటి బహుమతి అండర్ 17 సీనియర్స్ బహుమతి సాధించడం జరిగింది. అలాగే అండర్ 14 జూనియర్స్ బాలికలు,బాలురు రెండవ బహుమతి బాలురు రెండో బహుమతి, ఖోఖోలో కూడా రెండో బహుమతి, ఖోఖోలో కూడా రెండు బహుమతులు గెలుపొందారు. మూసాపేట మండల కేంద్రంలో ఎస్జీఎఫ్ మండల స్థాయి పోటీలో వేముల గ్రామానికి 8 బహుమతులు సాధించిన విద్యార్థులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వేముల గ్రామస్తులు, స్కూలు పిటి నిరంజన్ రావు, గ్రామ యువజన సంఘ అధ్యక్షులు గణేష్‌నాయుడు,ఎంఈఓ రాజేశ్వర్‌రెడ్డి, ఉపసర్పంచ్ తాజుద్దిన్, యువకులు, విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.



## 27న జాతీయ మెగా లోక్ అదాలత్ ఎస్సై వెల్లడి

**ఆత్మకూర్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** ఈనెల 27న ఆత్మకూరు మున్సిపల్ ఆవరణలో జాతీయ మెగా లోక్ అదాలత్‌కు నిర్వహిస్తున్నట్లుగా ఆత్మకూరు ఎస్సై వి.నరేందర్ విలేకరులకు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం రోజు ఆత్మకూరులో విలేకరులతో మాట్లాడుతూ జాతీయ మెగాలో పదాలతో పాల్గొనవలసిన ఏళ్ల తరబడిగా ఉన్నటువంటి భూతగాదాలు చీటింగ్ కేసులు అక్రమంగా తరలిస్తున్న ఇసుక మట్టి రవాణాకు సంబంధించిన కేసుల భార్య భర్తలకు మధ్య సంబంధించిన సమస్యలను పరిష్కరించుకునేందుకు మెగాలో తమ సమస్యల పరిష్కరించుకునేందుకు చొరవ చూపించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు నిర్వహించిన మేఘ లోకాదాలతో పలు కేసులు పరిష్కరించుకున్నారని ఈనెల 27 నెరవేయించనున్న మెగాలోక్ అదాలత్ కూడా పెద్ద ఎత్తున పాల్గొని సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



ఎస్సై వి నరేందర్

## వీపనగండ్ల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కె రాణి

**వీపనగండ్ల సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** వీపనగండ్ల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా కే రాణి శనివారం నాడు బాధ్యతలు చేపట్టారు. ఈమె గతంలో సి.టీం పోలీస్ స్టేషన్లో పనిచేసినట్లు తెలిపారు. వీపనగండ్ల పోలీస్ స్టేషన్ ఏర్పడిన అప్పటినుండి ఇప్పటివరకు చూస్తే మొట్టమొదటి మహిళా ఎస్సైగా బాధ్యతలు తీసుకున్నాం మొదటి ఎస్సైగా కే రాణి అయితే ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై నందికార నాయుడు మల్దకల్ ఎస్సైగా బదిలీ అయినట్లు పోలీస్ స్టేషన్ వార్గలు తెలిపాయి.



# నిజనిర్ధారణ కమిటీ సభ్యులను విడుదల చేయాలి

**పౌర హక్కుల సంఘం నాయకులు డిమాండ్**

**గద్వాల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** అరెస్ట్ చేసిన పౌర హక్కుల సంఘం నిజ నిర్ధారణ కమిటీ సభ్యులను తక్షణమే విడుదల చేయాలని గద్వాల పౌర హక్కుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆరుగురు సభ్యుల బృందాన్ని మణుగూరు పట్టణ ప్రాంతాల్లో సత్యనారాయణ స్వామి టెంపేల్ దగ్గర నిర్బంధించారు అన్నారు. మరో ఐదుగురిని మణుగూర్ బస్టాండ్ దగ్గర అక్రమంగా అరెస్టు చేశారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర పరిధిలో రఘునాథ్ పల్లి, కరిక గుడెం అడవుల్లో జరిగిన ఎన్కౌంటర్ 14 /9/2024 పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ జరిగిన ఎన్కౌంటర్ పై నిజనిర్ధారణకు వెళుతున్న సభ్యులను తెల్లవారుజామున మణుగూరు పట్టణ ప్రాంతంలో బస్సులో వెళ్తున్న ఆరుగురు సభ్యులను బస్సులోంచి కిందకు దింపి నిర్బంధిచారన్నారు. తెలంగాణలో బావ ప్రకటనస్వేచ్ఛకు, ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జరిగిన ఎన్నౌంటర్ పై అక్కడి వాస్తవా పరిస్థితులను తెలుసుకునేందుకు వెళ్తన్న బృందంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎం నారాయణ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సిటీ కమిటీ బాలకృష్ణ, సుదర్శన్ వెంకటేష్, మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ బాలన్న రెండో బృందం మదన కుమారస్వామి, సహాయ కార్యదర్శి, పౌర హక్కుల సంఘం, ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ రాంపేట రంజిత్, ఉపాధ్యక్షుడు, పౌర హక్కుల సంఘం, ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటి, నార వినోద్, ఉపాధ్యక్షుడు, పౌర హక్కుల సంఘం. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటి. మణుగూర్ ద్వారకా సెంటర్ దగ్గర పౌరహక్కుల సంఘం సహాయ కార్యదర్శి తిరుమల్ తో పాటుగా న్యాయవాది జాబాలిని కూడా అరెస్టు చేసారు అన్నారు. వీరందరిని అశ్వాపురం పోలీస్ స్టేషన్కు తరలించారు అన్నారు. అప్రజాసావమికంగా అరెస్టు చేయడాన్ని పౌర హక్కుల సంఘం ఉమ్మడి మహబూబనగర్ కమిటి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. పోలీసులు చేసిన బూటకపు ఎన్కౌంటర్ నిజనిర్ధారణలో బహిర్గతమవుతుందని, పోలీసులు భయపడి అక్రమంగా బంధించడం అ ప్రజాస్వామ్యం అన్నారు. చట్టవిర్ధం, దుర్మార్గం అన్నారు. మణిపూర్ మరణ హోమాన్ని ఆపలేని ఈ ప్రభుత్వాలు, మాట్లాడలేని ఈ ప్రభుత్వాలు, శాంతియుతంగా వెళుచున్న వాళ్ళని అడ్డగించడానికి తీవ్రంగా ఖండించారు. అక్రమంగా అరెస్ట్ చేసిన అందరని విడుదల చేయాలని పౌరహక్కుల సంఘం మహబూబనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎండి సుభాన్, జిల్లా సహాయ కార్యదర్శి మహాదేవ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు మహేష్, విజయ్ భాస్కర్ రెడ్డి, తెలంగాణ ప్రజాఫంట్ రాష్ట్ర నాయకులు ఎస్ ప్రభాకర్, తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర కార్యదర్శి గోపాల్, పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కో కన్వీనర్ ఇక్బాల్ పాషా, చైతన్య మహిళా సంఘం జిల్లా నాయకురాలు జయమ్మలు డిమాండ్ చేశారు.



ఉమ్మడి జిల్లా పౌర హక్కుల సంఘం నాయకులు సుభాన్

## ఢిల్లీ వరల్డ్ స్కూల్లో ఘనంగా గ్రాండ్ పేరెంట్ సమావేశం

**వనపర్తి రూరల్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** ఢీల్లీ వరల్డ్ స్కూల్ లో శనివారం నాడు ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిన్నారుల అమ్మమ్మ, నాయనమ్మ,తాతయ్యలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.వారు తన చిన్నతనంలో పాఠశాల అనుభవాలను పంచుకోవడం జరిగింది. అప్పటి ఉపాధ్యాయులు కేవలం చదువుకే ఎక్కువగా ప్రాముఖ్యత ఇచ్చేవారని తెలియజేశారు. కానీ ఢిల్లీ వరల్డ్ స్కూల్ లో చదువుతోపాటు ఇతర కార్యక్రమాలు ఎక్కువగా ప్రాముఖ్యత ఇస్తున్నారని సంతోషపడ్డారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురిని శాలువతో పూల బొకెతో సన్మానించిన అనంతరం గ్రాండ్ పేరెంట్స్ తో పాటు విద్యార్థులకు కూడా ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రాండ్ పేరెంట్స్ చేత కేక్ కట్ చేయడం జరిగింది. వచ్చిన గ్రాండ్ పేరెంట్స్ మాట్లాడుతూ ఇలాంటి ఈ కార్యక్రమానికి మమ్ములను పిలిపించినందుకు వారి యొక్క సంతోషాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులను భాగస్వామ్యం చేసినందుకు వారు పాఠశాల యాజమాన్యాన్ని ప్రిన్సిపల్ కి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేయాలి అని అన్నారు. విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ సరితా మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని తెలియజేస్తూ కార్యక్రమానికి వచ్చిన విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సరిత,గ్రాండ్ పేరెంట్స్ ,టీచర్ ,విద్యార్థులు పాల్గొన్నారు.




ఢిల్లీ వరల్డ్ స్కూల్లో గ్రాండ్ పేరెంట్ సమావేశంలో పాల్గొన్న అమ్మమ్మలు,తాతయ్యలు

## వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం అమలు చేయాలి

**అమరచింత సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** వ్యవసాయ కూలీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర చట్టం అమలు చేయాలని ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి, చింతలన్న డిమాండ్ చేశారు. శనివారం అమరచింత మండలంలోని నందిమల్ల గ్రామంలో వ్యవసాయ కూలీలతో ఆయన మాట్లాడుతూ, వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో పోరాటాల ఫలితంగా ఉపాధి హామీ పథకం వ్యవసాయ కూలీలకు ఉపాధి పని దక్కిందని ఆయన అన్నారు. ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12,000 ఇస్తామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన హామీ ప్రకారం వ్యవసాయ కూలీలకు పెన్షన్ 10 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే గ్రామాలలో ఉపాధి పనులు లేక కూలీలు దుర్భర పరిస్థితి కొనసాగిస్తున్నారని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఉపాధి హామీ పనులను 200 రోజులు కూలీలకు ఉపాధి చూపాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలకు సిద్ధమవుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మరళి వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.



అమరచింత మండలంలోని నందిమల్ల గ్రామంలో వ్యవసాయ కూలీలతో మాట్లాడుతున్న సంఘం నాయకులు

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**బిసి పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేంధర్ గౌడ్**

**వనపర్తి టౌన్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు కలసికట్టుగా కృషి చేద్దామని బిసి పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేంధర్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్.బి ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి రాచాల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహాలు ఏర్పాటు చేసేది జయంతి, వర్ధంతులకు దండలు వేసి నివాళులు అర్పించడానికి కాదని, ఆ విగ్రహాన్ని చూసి స్ఫూర్తి పొందాలనే ఉద్దేశ్యంతో నే ఏర్పాటు చేస్తారని అన్నారు. ఆ మహనీయుని వల్లే నేడు మనమందరం స్వేచ్ఛగా జీవిస్తున్నామని,1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బీఆర్ అంబేద్కర్ దేశానికి తొలి న్యాయశాఖ మంత్రి అయ్యారని,తన పదవీకాలంలో సామాజిక ,ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, ఆదిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా ఇంకా అసమానతలు ఉన్నాయని, అసమానతలు లేని సమాజం కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రాచాలను శాలువతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు.



డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాచాల యుగేంధర్ గౌడ్

## మహాప్రసాదంతో విఘ్నేశ్వరునికి నైవేద్యం

**చిన్నచింతకుంట,సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో గణపతి నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయి. మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ, గోల్డెన్ యూత్ ఆధ్వర్యంలో గణపతి ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు నిత్య పూజలు అందుకుంటున్నాడు. లంబోదరుడు ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో శనివారం 8వ రోజు 108 ప్రసాదాలతో విఘ్నేశ్వరునికి మహా నైవేద్యాన్ని సమర్పించారు. బాలగంగాధర్ తిలక్ యూత్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన గణనాథుని ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుపుతున్నారు. శనివారం గణపతి హోమం తదితర యాగాలను భక్తి శ్రద్ధలతో జరిపించారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో వినాయక మండపాల వద్ద నిర్వాహకులు భక్తులకు ఉచిత అన్నదానాన్ని నిర్వహిస్తున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని వినాయక మండపాల వద్ద రాత్రి వేళల్లో మహిళలు బొడ్డెమ్మలు, యువకులు కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామాలు భక్తితో మునిగి తేలుతున్నాయి. వినాయక ఉత్సవాలు మండలంలో వైభవంగా జరుగుతున్నాయి.



108 ప్రసాదాలతో విఘ్నేశ్వరునికి నైవేద్యాలు సమర్పించిన దృశ్యం

## కెమెరాలతోనే నేరాల నియంత్రణ: వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు

**చిన్నంబావి,సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బెక్కెం, దగడపల్లి గ్రామాలలో గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను డీఎస్పీ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఒక్క సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానమనే విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ప్రస్తుత సమాజంలో దొంగతనాలు, దాడులు పెరిగిపోయాయని నియంత్రించడంతో పాటు నిందితులను గుర్తించి పట్టుకోవడంలో సిసి కెమెరాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయని వెల్లడించారు. గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన ఎస్ఐ పబ్బతి రమేష్‌ను అభినందించారు. కార్యక్రమంలో రైతు కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు బెక్కం గ్రామ సంఘం అధ్యక్షుడు హనుమంతు, సభ్యులు బాలకిష్టయ్య, కాంతయ్య, రబ్బా, కాంగ్రెస్ పార్టీ నాయకులు మందడి కృష్ణ, ఈదన్న యాదవ్, రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





దగడపల్లి, బెక్కెం గ్రామాలలో సిసి కెమెరాలను ప్రారంభిస్తున్న డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు

## నేడు పేటలో విద్యుత్ అంతరాయం

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** పట్టణంలో ఆదివారం ఉదయం 9 గం.ల నుండి 12 గం.ల వరకు స్తంభాలకు స్విచ్ బోర్డు ఫిట్టింగ్ పనుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ మహ్మద్ రఫీ తెలిపారు. సివిల్ 1 ఫీడర్ పరిధిలో బస్సు డిపో సాయి విజయ్ కాలనీ, సింగార్ బేస్ కాలనీ, సరాఫ్‌బజార్, దర్గా ఏరియా, కుమ్మరివాడి, దామరగిద్ద రోడ్, అగ్రహార్ పేట ఏరియా వస్తాయి. చిన్నపిల్లల ఆసుపత్రి ఫీడర్ కింద పాతబస్టాండ్, మనోహర్ థియేటర్, ఆజ్జన్‌పేట ఏరియా, రవితేజ స్కూల్ ఏరియా, ఎస్పీ ఆఫీస్ ఏరియా, వనిత ఆసుపత్రి ఏరియా వస్తాయి. విద్యుత్ వినియోగదారులు, వ్యాపారస్తులు ఈ అంతరాయానికి సహకరించాలని ఏఈ కోరారు. వ్యాపారస్తులు అంతరాయానికి సహకరించాలని ఏఈ కోరారు.

## ఎస్‌జీఎఫ్ క్రీడల్లో ఏకలవ్య గురుకుల విద్యార్థుల ప్రతిభ



**వెల్దండ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**వెల్దండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం జరిగిన ఎస్‌జీఎఫ్ క్రీడల ఎంపికలో గుండాలలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షి పాఠశాలకు చెందిన విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల్లో తమ సత్తా చాటారు.త్వరలో ఏపీలోని మాచర్లలో జరగబోయే జోనల్ స్థాయిలో నిర్వహించనున్న అండర్ 14, 17 విభాగాల్లో 32 మంది విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. వైస్ ప్రిన్సిపాల్ సుమన్, భాస్కర్, పీఈటీ రాణి దేవి, అశిష్‌యాదవ్, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## వర్షాల వల్ల బాధితులకు సహాయార్థం

**నారాయణపేటటౌన్,సెప్టెంబరు14 ప్రభాతవార్త:**ఇటీవల రాష్ట్రంలో కురిసిన భారీవర్షాల వల్ల నష్టపోయిన బాధితుల సహాయార్థం కోటి రూపాయలు విరాళాన్ని ఎస్పీ బాలు అభిమాన సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికార ప్రతినిధి ఎపి జితెందర్‌రెడ్డి మానవతా దృక్పథంతో సాటి మానవులకు చేయూతనందించి ఆదుకున్న రియల్ హీరో అని బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి, వసంత్‌కుమార్, ఎంవి నాగరాజు అన్నారు. వరద బాధితులకో కోటి రూపాయల విరాళం చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందించడం అభినందనీయమని అన్నారు.

## సమస్యలపై అధికారులు స్పందించాలి

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** గురుకుల బాలికల కళాశాలలో గల చెట్టుకు ఉన్న కందిరీగలు పొరపాటున కందిరీగలు ఒక్కసారి దాడిచేస్తే వందల మంది విద్యార్థినుల పరిస్థితి ఏంటి ఇంత దారుణ పరిస్థితికి బాధ్యులు ఎవరు? అవి ఒక్కసారి దాడిచేస్తే ఇప్పటికే ఇక్కడ హాస్టల్లో కుక్కలు కరిచి 14 మంది విద్యార్థినిలు గాయపడినట్లుగా సమాచారం ఉందన్నారు. ఈ విషయంలో శనివారం నోడల్ అధికారిని కలువగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నోడల్ ఆఫీసర్ల మీద చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల పిడిఎస్‌యు, పివైఎల్, ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థినిల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

## కొనసాగుతున్న సభ్యత్వ నమోదు



**మక్తల్,సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** మండలంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతున్నది. శనివారం మండలంలోని మాద్వార్‌లో సభ్యత్వ నమోదు చేపట్టారు. పార్టీని సంస్థాగతంగా నిర్మాణం చేయడంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సంస్థాగతంగా బలపడి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయబావుటా ఎగురవేసేందుకు సైనికుల వలె పని చేయాలని బిజెపి రాష్ట్రనాయకులు కొండయ్య అన్నారు. కార్యక్రమంలో కర్నిస్వామి,శ్రీనివాస్‌రెడ్డి,ఆశప్ప, పోలీస్ లక్ష్మా రెడ్డి, పేటవెంకటయ్య,శ్రీనివాస్,వీరేష్‌గౌడ్,వడ్లభానుప్రకాష్, ఎపోలీస్ ముకుందారెడ్డి, ఆసిరెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరికి ఘన నివాళి



**మక్తల్,సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ శనివారం మక్తల్ పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం పార్టీ కోసం ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు గోవిందరాజు, లక్ష్మణ్, భరత్‌కుమార్, వెంకటయ్య, నరసింహ, బాలు, వెంకటప్ప, నాగులు, నరసింహులు, వెంకటే ష్, రాయప్ప, శ్రీనివాసులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి అవాంతరాలు జరగొద్దు..

**మొదటిపేజీ తరువాయి భాగం..**



సమావేశానికి హాజరైన అధికారులు సిబ్బంది

అధికారుల సిబ్బంది సంయమనం పాటించాలని అధికారులకు సూచించారు. సీఎం పర్యటన సజావుగా అయ్యేటట్లు చూడాలని పోలీసు అధికారులకు తెలిపారు. బందోబస్తు నిమిత్తం ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, నలుగురు డీఎస్పీలు, 15 మంది సిఐలు, 30 మంది ఎస్సైలు, 98 మంది ఏఎస్సైలు, 190 మంది పోలీస్ కానిస్టేబుల్‌లో 50 మంది హోమ్‌గార్డు సిబ్బంది బందోబస్తు విధుల్లో పాల్గొననున్నట్లు ఎస్పీ వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, ఎఆర్ అదనపు ఎస్పీ సురేష్‌కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డిసిఆర్‌బి డీఎస్పీ రమణారెడ్డి, భూత్పూర్ సిఐ రామకృష్ణ, ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ శివకుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కమ్యూనిస్టుల జీవితాలు సమాజానికి వెలుగులు

**మొదటిపేజీ తరువాయి భాగం..**

ప్రముఖ విద్యావేత్తలు లక్ష్మణ్‌గౌడ్ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ లక్ష్మీదేవమ్మ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మహిళా సంఘ స్థాపకుల్లో ముఖ్యపాత్ర వహించారని, పార్టీ జిల్లా కమిటి సభ్యురాలుగా జిల్లాలో అనేక పోరాటాల్లో పాల్గొన్నారని గుర్తు చేశారు. లక్ష్మీదేవమ్మ తమ కుటుంబాన్ని మార్క్సిస్టు పార్టీకి అనుకూలంగా మార్చిందని, ఇద్దరు కుమారులు ఒకరు డాక్టర్‌గా మరొకరు అడ్వకేట్‌గా రాణిస్తున్నారన్నారు. ఆమె మనువరాలును కూడా పార్టీ పూర్తికాలం కార్యకర్తగా ఢిల్లీలో పని చేస్తుందని జీవితాంతం పేదల కోసం మార్క్సిస్టు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిందని, చివరికి తన పార్థీవదేహం కూడా సమాజానికి ఉపయోగపడాలని కోరుకునే మహబూబ్‌నగర్ మెడికల్ కళాశాలకు ఆమె పార్థీవదేహాన్ని అందించారని పేర్కొన్నారు. ఆమె కుమారులు అర్జున్, డా. ఉదయ్‌కుమార్, ఆమె బంధుమిత్రులు పార్థీవదేహాన్ని మెడికల్ కళాశాలకు అప్పజెప్పారు. సంతాప సభకు అధ్యక్షులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.పద్మ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, చంద్రకాంత్, రాజకుమార్, నల్లవెల్లి కురుమూర్తి, చంద్రకాంత్, రాజకుమార్, ఆర్.శ్రీనివాసులు, వెంకటస్వామి గోపాల్, భరత్, ప్రశాంత్, ఎం.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ తైక్వాండో పోటీలకు టెక్నికల్ డెలిగేట్‌గా బాబులాల్: ఎమ్మెల్యే కసిరెడ్డి

**కల్వకుర్తి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** సీబీఎస్ఈ తైక్వాండో పోటీలకు టెక్నికల్ అధికారిగా ఇంటర్నేషనల్ తైక్వాండో క్రీడాకారుడు బాబులాల్ ఎంపిక య్యారు. శనివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బాబులాల్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎంచుకున్న క్రీడలో రాణించేందుకు నిరంతరం సాధన చేయాలని సూచించారు. నిరంతరం శ్రమ, కఠోర సాధననే విజయ తీరాలకు చేర్చుతాయని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ తైక్వాండో క్రీడాకారుడు జే.బాబులాల్‌కు అరుదైన గౌరవం లభించిందని ఎమ్మెల్యే అన్నారు. సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యూకేషన్ సౌత్ జోన్ క్రీడా పోటీలకు తెలంగాణ నుంచి బాబులాల్‌ను టెక్నికల్ డెలిగేట్‌గా ఎంపిక కావడం హర్షించదగ్గ విషయాలను ఆయన పేర్కొన్నారు. అనంతరం బాబులాల్ మాట్లాడుతూ ఈ నెల 20 నుంచి 23వరకు 4రోజుల పాటు మహారాష్ట్రలో నిర్వహించే సౌత్ జోన్ 2 తైక్వాండో పోటీలకు సాంకేతిక ప్రతినిధిగా తాను వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. బాబులాల్‌ను సీబీఎస్ఈ స్పోర్ట్స్ హెడ్ మంజిత్ సింగ్ ఈ మేరకు ఓ లేఖరలో సమాచారమందించినట్లు బాబులాల్ పేర్కొన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా తైక్వాండో అధ్యక్షులుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర ప్రెసిడెంట్‌గా సతీష్‌గౌడ్, రాష్ట్ర సెక్రటరీగా ప్రవీణ్‌కుమార్‌లు వ్యవహరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యేను బాబులాల్ శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో కాయితీ వెంకట రంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, గోళి సురేందర్‌రెడ్డి, పల్లె వినయ్, తుల్జారెడ్డి, ఆశప్ప, శేఖర్‌యాదవ్, విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

## సమాజంలో కనిపించే దేవుళ్లు గురువులు...

**లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మన్ లయన్ తెప్ప శ్రీను**

**కల్వకుర్తి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా పీబీఆర్ కన్వెన్షన్ హాల్ నాగోల్‌లో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 320ఎ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోటేశ్వర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మన తలరాత రాసేది బ్రహ్మదేవుడు అయితే మన జీవితాలను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని ఆయన పేర్కొన్నారు. అటువంటి ఉత్తమ ఉపాధ్యాయులను క్లబ్ తరుపున సన్మానించడం ఎంతో గర్వకారణమన్నారు. కార్యక్రమంలో మొత్తం 80 క్లబ్‌ల నుంచి 150 మంది గురువులను శాలువాలతో సన్మానించి మెమెంటోలను అందించారు. నాగర్‌కర్నూల్ నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా వెంకటలక్ష్మి, బుసిరెడ్డి శ్రీదేవిలతో పాటు ఉత్తమ ఉపాధ్యాయులందరిని లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోటేశ్వర్‌రావు, వైస్ గవర్నర్ డాక్టర్ మహేందర్‌రెడ్డి, రీజియన్ చైర్మన్ తెప్ప శ్రీనులు శాలువాలతో సన్మానించి మెమెంటోలను బహుకరించారు. కార్యక్రమంలో రీజియన్ సెక్రటరి ప్రేమ్‌కుమార్‌రెడ్డి, జోన్ చైర్మన్ శివ, శ్రీను తదితరులు ఉన్నారు.



## ప్రమాదాల నివారణకు కృషి

**వేగ నియంత్రికలను ఏర్పాటు చేసిన ఎస్సై రవినాయక్**

**రాజాపూర్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** జాతీయ రహదారిపై అతి వేగంగా వెళ్తున్న వాహనాల వల్ల రాజాపూర్ ముఖ్య కూడలిలో ప్రమాదాలు చోటు చేసుకుంటుండడంతో వాహనాల వేగానికి కళ్లెం వేసేందుకు రాజాపూర్ ఎస్సై రవినాయక్ ఆధ్వర్యంలో శనివారం వేగ నియంత్రికలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రవినాయక్ మాట్లాడుతూ వాహనదారులు జాతీయ రహదారి ముఖ్య కూడలి దాటే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని వాహనాల వేగాన్ని గమనిస్తూ రోడ్డు క్రాస్ చేయాలని వాహనదారులకు సూచించారు. రోడ్డు నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటిస్తూ నడుచుకోవాలని లైసెన్స్ లేనివారికి ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని ఒకవేళ లైసెన్స్ లేకుండా రోడ్డుపైకి వస్తే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ విధిగా ధరించాలని ప్రతి ఒక్కరు పోలీసుల సలహాలు, సూచనలు పాటించాలని ఈ సందర్భంగా ఎస్సై రవి నాయక్ వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.




## యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

**భక్తి శ్రద్ధలతో గణపయ్యకు ప్రత్యేక పూజలు**

**రాజాపూర్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో భగత్‌సింగ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపయ్య వద్ద శనివారం వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 41 సంవత్సరాలుగా ఆలయ ఆవరణలో విఘ్నేశ్వరుడిని ప్రతిష్టిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించేందుకు భగత్‌సింగ్ యువజన సంఘం సభ్యులు కృషి చేస్తూ వస్తున్నారు. శనివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు భగత్‌సింగ్ యువజన సంఘం సభ్యులు, వినాయక ఉత్సవ కమిటి సభ్యులు పేర్కొన్నారు. ప్రతి ఏడాది భగత్‌సింగ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపయ్య వద్ద నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన ప్రజలు విశేషంగా ఆదరిస్తున్నారని ఈ సందర్భంగా వారు ప్రజలకు, భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## మానవుల్లో మార్పు కోసం మహ్మద్ ప్రవక్త జననం

**- రేపు ఈద్ మిలాద్-ఉన్-నబీ పర్వదినం..- ఈద్ మిలాద్-ఉన్-నబీ జాగరణ నేడు..**

**భూత్పూర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** ముస్లింలు జరిపే ముఖ్య పండుగలలో రంజాన్, బక్రీద్, మొహర్రం పండుగల కంటే ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగ చాలా ముఖ్యమైంది..ఇస్లాం మతంలో మిలాద్ ఉన్ నబీకి ఎంతో ప్రాముఖ్యత ఉంది.ఇస్లాం మతంలో చివరి ప్రవక్త మొహ్మద్ పుట్టినరోజు.దీన్ని అరబిక్ లో మౌగ్లీత్ అని కూడా అంటారు.మౌగ్లీత్ అంటే పుట్టుక అని,నబీ అంటే పండుగ అని అర్థంగా చెబుతారు.మొత్తంగా ఈద్ మిలాద్ ఉన్ నబీ అంటే మొహ్మద్ ప్రవక్త పుట్టిన రోజు పండుగ అని చెబుతుంటారు.ఈద్ మిలాద్ నబీ ఇస్లాం మత స్థాపకుడు,చివరి ప్రవక్త అయిన మొహ్మద్ ప్రవక్త జన్మించిన రోజుగా చెబుతారు. ఇస్లాం మతంలో ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉంది.ఎంచేతంటే ఇస్లాం మత ప్రవక్తలలో కడపడివాడు చివరివాడు ప్రప్పెట్ మొహ్మద్ ప్రవక్త పుట్టినరోజు.ఇతను ఇస్లాం క్యాలెండర్ మూడో నెలలో 12రబీ అల్ అవ్వల్ నాత్ రోజున ఈ లోకంలో జన్మించినట్లు ఇస్లాం మతపెద్దలు చెబుతారు. మొహ్మద్ ప్రవక్త మతంతో పాటు సర్వమత మానవుల్లోమంచితనం, ధర్మబద్ధమైన సత్ప్రవర్తనను నింపేందుకు జన్మించాడని తెలుపుతారు.ఈద్ మిలాద్ ఉన్ నబీ జరిపే ముందు రోజు రాత్రంతా ముస్లింలు జాగరణ చేసి అల్లా ప్రవక్త మొహ్మద్ కోసం మజీదులలో ప్రార్థనలు చేస్తారు.మొహ్మద్ ప్రవక్త మరణాంతరం ఆయన కుటుంబ సభ్యులలో ఒకరు మక్కాను స్థాపించినట్లు ముస్లిం,ఇస్లాం మతపెద్దలు చెబుతారు.10,11వ శతాబ్దాలలో ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగలు నిర్వహిస్తారు.ముస్లింలు మసీదులలో రాత్రంతా జాగరణలు చేస్తూ మరుసటి రోజు తెల్లవారు జాము నుంచే మజీదులలో అల్లా కోసం ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.మధ్యాహ్నం అన్నదానాలు నిర్వహిస్తారు.తమ శక్తికొలది ముస్లింలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు.మంచితనానికి మారుపేరుగా మొహ్మద్ ప్రవక్త బోధనలు సమాజంలో ప్రతిఒక్కరూ ఆచరించాల్సిన అవసరముందని చెప్పవచ్చు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్యక్తి కాదు శక్తి

**కంచిరావుపల్లి గ్రామంలో విగ్రహావిష్కరణలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**పెబ్బేరు సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో ఘనంగా డాక్టరు బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర తెలియజెస్తూ వారి జీవితం నేటి యువతకు మార్గదర్శకం ,ఎంతో పేదరికంలో దళిత కుటుంబంలో జన్మించిన ఎంతో కష్టపడి చదివి,విజ్ఞానానికి ప్రపంచానిఇకి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు,దేశ స్వతంత్ర ఉద్యమంలో దేశ పునర్నిర్మాణంలో వారు చేసిన సేవలను తెలియజెస్తూ వారి ఆశయ సాధకులుగా చేయాల్సిన బాధ్యతలను వివరించడం జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏదో ఒక వర్గానికి చెందినవారు కాదని ఈ దేశానికి సంబంధించిన విజ్ఞానమని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహిళలకు ఓటు హక్కు కల్పించడం ,బడుగు బలహీన వర్గాలను అన్ని రంగాల్లో రాణించడానికి వారు చూపిన దారి,దేశంలో అత్యున్నతమైన రాజ్యాంగాన్ని నిర్మించడంలో వారి కృషి ,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సమాజసేవ రాజకీయ ప్రవేశం వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ స్థాయిల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు వివిధ సంఘాల నాయకులు కంచిరావుపల్లి గ్రామ ప్రజలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన విభాగం తదితరులు పాల్గొన్నారు.



విగ్రహావిష్కరణ భాగంగా పాల్గొన్న జిల్లెల చిన్నారెడ్డి

## మంత్రి జూపల్లికృష్ణారావుని కలిసిన జర్నలిస్టులు

**కొల్లాపూర్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** కొల్లాపూర్ పట్టణ చౌటబెట్ల శివారులో జర్నలిస్టులకు కేటాయించిన ఇండ్ల స్థలంలో ఇల్లు నిర్మించి ఇవ్వాలని కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో పని చేస్తున్న జర్నలిస్టుల బృందం శనివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కలవడం జరిగింది. జర్నలిస్టుల సమస్యల గురించి మంత్రి జూపల్లితో చర్చించడం జరిగింది. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి దృష్టికి జర్నలిస్టులు తీసుకెళ్లారు. గతంలో జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలోనే ఇండ్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ జర్నలిస్టులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలో జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని సందర్శిస్తానన్నారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం చేస్తానని తెలిపారు. చౌటబెట్ల శివారులో సర్వే నం. 72/3లో 1:20 గుంటల స్థలాన్ని ప్రభుత్వం జర్నలిస్టులకు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ల స్థలాలు కేటాయిస్తూ వారికి గూడు నీడ ఏర్పాటు చేయడం అభినందనీయమని వీలైనంత త్వరగా ప్రస్తుత ఈ స్థలాన్ని ప్రస్తుత ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును జర్నలిస్టులకు త్వరగా పట్టాలు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో కొల్లాపూర్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సాక్షి టివి మాలె రాజేందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి టివి 9 సురేష్, కోశాధికారి ఐ న్యూస్ నరసింహా, ఎన్ టివి వినోద్, వి6 పుల్లయ్య, మహాన్యూస్ రామ్‌రెడ్డి, టి న్యూస్ కేశవులు, 99 టివి రాజేష్‌గౌడ్, హెచ్‌ఎంటివి వెంకటేష్, 10టివి చాంద్‌పాషా, ప్రైమ్ న్యూస్ సతీష్, 6టివి ప్రదీప్, అమ్మన్యూస్ వెంకటేష్, టివి5 రమేష్, స్వతంత్ర టివి శేఖర్ పాల్గొన్నారు.



రవీంద్రభారతిలో మంత్రి జూపల్లిని కలిసిన కొల్లాపూర్ ఎలక్ట్రానిక్ మీడియా బృందం

## అశ్విని చంద్రశేఖర్‌కు ఆచార్య దేవోభవ జాతీయ పురస్కారం

**సర్వేపల్లి రాధాకృష్ణన్ మనుమడు డా.సుబ్రమణ్యం చేతుల మీదుగా ప్రచారం**

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** విధి నిర్వహణలో, సమాజ సేవలో విశేష సేవలందిస్తున్న ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్‌కు ఆచార్య దేవోభవ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించింది. భారతరత్న డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ 135వ జయంతిని పురస్కరించుకుని యువతేజం ట్రస్టు, కలాం విజన్ ఆధ్వర్యంలో శనివారం తిరుపతిలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు భారతరత్న డా. సర్వేపల్లి రాధాకృష్ణన్, మాజీ రాష్ట్రపతి దివంగత వివి గిరి మనుమడు జి.సుబ్రమణ్యం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా విద్యా రంగంలో విశేషాలు సేవలందించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, తమిళనాడుకు చెందిన 135 మంది ఉపాధ్యాయులకు ఆచార్యదేవోభవ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను ప్రధానం చేశారు. అందులో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన ఎస్‌జిటి ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్‌కు భారతరత్న డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ మనుమడు జి. సుబ్రమణ్యం ఆచార్య దేవోభవ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ప్రధానం చేశారు.




అవార్డు అందుకుంటున్న అశ్విని చంద్రశేఖర్

## వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎస్‌పి యోగేష్ గౌతమ్

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని మెయిన్ చౌక్ దగ్గర శ్రీ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని, అందరు తాము మొదలుపెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తయ్యేలా చూడాలని, కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలను నింపాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, శ్రీ ఫ్రెండ్స్ యూత్ కమిటి సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అన్నప్రసాద కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రారంభించారు. గణేష్ నిమజ్జనం వరకు ప్రతి ఒక్కరూ పోలీస్ వారికి సహకరించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా నవరాత్రులు, నిమజ్జన శోభాయాత్ర నిర్వహించుకోవాలని ప్రజలకు తెలిపారు. పూజా కార్యక్రమంలో సిఐలు శివశంకర్, రామ్‌లాల్, ఎస్సై వెంకటేశ్వర్లు, శ్రీ ఫ్రెండ్స్ యూత్ కమిటి సభ్యులు నవీన్, సంపత్, సురేష్, శివ, వెంకట్, రాజు, ఇర్ఫాన్ పాల్గొన్నారు.





## పేట ప్రజలకు రుణపడి ఉంటా..

**- మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ**

**- పేటలో నిమజ్జనం ఎరుగని మహాగణపతికి ప్రత్యేక పూజలు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** నారాయణపేట ప్రజలకు రుణపడి ఉంటానని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని పలు మండపాల్లో కొలువుదీరిన వినాయకులను ఆమె దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పళా ఏరియాలోని 800ఏండ్ల నాటి నిమజ్జనం ఎరుగని మహాగణపతిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజల విఘ్నాలు తొలగి, సుఖశాంతులతో జీవించేలా చూడాలని వేడుకున్నారు. పలుకాలనీల్లో అన్నప్రసాదాల కార్యక్రమాలను ప్రారంభించారు.



పూజలు నిర్వహిస్తున్న ఎంపీ డీకే అరుణ

## వినాయక చవితి సందర్భంగా అన్న ప్రసాద వితరణ

**కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

**పెబ్బేరు** సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : పెబ్బేరు పట్టణ కేంద్రంలోని నాలుగో వార్డ్ నందు వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని మహాగణపతి వారిని పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకటే ,రాములు యాదవ్, మండల అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, రాంపురం సహదేవుడు, పాతపల్లి చంద్రశేఖర్ ,టీ వరల్డ్ మహేష్ ,కిషోర్,జానకి రాముడు దర్శించుకోవడం జరిగింది.

## మసీదుల పరిశుభ్రతా చర్యల్ని పర్యవేక్షించిన కమిటీ అధ్యక్షుడు సాధిక్

**భూత్పూర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** ఇస్లాం మత స్థాపకుడు ప్రప్పెట్ మొహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ఈద్ మిలాద్-ఉన్-నబీ పర్వదినం ఆదివారం రాత్రి జాగరణ,సోమవారం జరిపే ప్రత్యేక ప్రార్థనల కోసం భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పురాతన మజీద్ జామె మజీద్,బీసీ కాలనీలో నూతనంగా నిర్మించిన మదీనా మజీద్‌ల పరిశుభ్రతా చర్యల్ని ఉమ్మడి మజీద్‌ల కమిటీ అధ్యక్షుడు మొహ్మద్ సాధిక్ శనివారం పర్యవేక్షించారు.

## విఘ్నేశ్వరుడికి ఎమ్మెల్యే యెన్నం పూజలు



**జడ్చర్ల, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ పట్టణంలోని మండపాల వద్ద ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నలంద ఆటో స్టాండ్, భగత్‌సింగ్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన మండపం, కొత్త చెరువు రోడ్డులో, బ్రాహ్మణవాడిలో, రవీంద్రనగర్‌లో, కన్యకా పరమేశ్వర్ ఆలయంలో ఏర్పాటు చేసిన రవిఘ్నేశ్వరుడికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా పలు మండపాల్లో తీర్థప్రసాదాలు స్వీకరించారు.అన్నప్రసాద పంపిణీకార్యక్రమాలను ప్రారంభించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినద్‌కుమార్, చైర్మన్ ఆనంద్‌గౌడ్, నాయకులు సిరాజ్‌ఖాద్రి,లక్ష్మణ్‌యాదవ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## సోమవారం ప్రజావాణి రద్దు..

**గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** ఈనెల 16వ తేదీ (సోమవారం) మిలాద్ ఉన్ నబి పండుగా సందర్భంగా ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించినందున ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడదని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజల ఇట్టి విషయాన్ని గమనించి సోమవారం రోజు కలెక్టర్ కార్యాలయానికి వచ్చి ఇబ్బందికి గురి కాకూడదని ఆయన తెలపారు.

## ఎస్సీ వర్గీకరణ కమిటీ అధ్యక్షుడిగా దళితుడు లేడా..

**- జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ యాదయ్య**

**జడ్చర్ల, సెప్టెంబర్14, ప్రభాతవార్త:** 30ఏండ్ల సుదీర్ఘ పోరాటంలో సుప్రీంకోర్టు ఇచ్చినతీర్పు అధ్యయనం చేసి సిఫార్సు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వేసిన కమిటీ అధ్యక్షుడిగా ఉత్తమ్‌కు మార్‌రెడ్డిని నియమించడం వెనక ప్రభుత్వం ఉద్దేశం ఏంటో తెలుపాలని మహబూబ్‌నగర్ జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కమిటీ అధ్యక్షుడిగా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మంత్రి దామోదర రాజనర్సింహను నియమించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏనాడూ మాదిగలు న్యాయం చేయలేదని చెప్పారు. ఉత్తమ్ వల్ల మాదిగ జాతికి ఎలాంటి ఉపయోగం జరగదని పేర్కొన్నారు.

## పర్యావరణహితం గ్రీన్ గణేశ్

**జడ్చర్ల, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** పచ్చని చెట్టు ప్రగతికి మెట్లు అని, హరితహారం స్ఫూర్తిలో గ్రీన్ గణేశ్‌ను ఏర్పాటు చేయడం చాలా బాగుందని జడ్చర్లలోని వీరశివాజీనగర్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు జయపాల్‌రెడ్డి సభ్యులతో కలిసి సందర్శించారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అచల్‌రెడ్డి, శక్తి అధ్యక్షురాలు శక్తి లావణ్య, గోనెల రాధాకృష్ణ, విశ్వనాథ్, నిచల్, సూరి,కార్తీక్, కృష్ణమూర్తి,చారి పాల్గొన్నారు.

## శ్రీ కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు

**రూ. 4.66 లక్షల ఆదాయం**



**చిన్నచింతకుంట, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలువబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు శనివారం నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులు కానుకల రూపేనా హుండీలో వేసిన నగదును ఆలయ ఈఓ మదనేశ్వర్‌రెడ్డి, దేవస్థాన ఇన్‌స్పెక్టర్ వీణ సమక్షంలో హుండీని లెక్కించగా రూ.4లక్షల 66వేల 762ఆదాయం రావడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలోభక్తులు గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కరాచారి, ఆలయ సిబ్బంది, అర్చకులు, పలు సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.